

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ చేతుల మీదుగా ఉద్యమకారులకు చైతన్యపురిలో ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ప్రశంస పత్రాలను అందజేశారు. ( విశ్వంభర, చైతన్యపురి)



## అమెరికా రాయబారి సెర్జియో గోర్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భేటీ

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: భారత్‌లో అమెరికా రాయబారి సెర్జియో గోర్ తో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ మర్యాదపూర్వక భేటీ 30 నిమిషాలకు పైగా కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ అంశాలు చర్చించారు. తెలంగాణలో విద్య, ఉపాధి, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లే తెలంగాణ విద్యార్థులకు వీసాలను పెంచాలని, వీసా అపాయింట్‌మెంట్లు సకాలంలో లభించేలా సహకరించాలని కోరారు. వీసా ఇంటర్వ్యూ స్లాట్లను పెంచాలని, వీసా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని కోరారు. అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న తెలంగాణ కు చెందిన వివిధ రంగాల నిపుణుల సమస్యలను కూడా రాయబారి దృష్టికి తీసుకెళ్లారు. ఎ-1దీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్, వీసా స్టాంపింగ్ ఆలస్యం కాకుండా సరళతరం చేయాలని కోరారు. వీసా నిబంధనల్లో వచ్చే మార్పులపై ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. అమెరికాలో చదువుతున్న తెలంగాణ విద్యార్థుల భద్రత, సంక్షేమంపై కూడా చర్చించారు. తెలంగాణలో అమెరికా సంస్థలకు విస్తృత పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివరించారు. ఐటీ, కృత్రిమ మేధ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, స్టార్టప్‌లు, పరిశోధన, ఆధునిక సాంకేతిక రంగాల్లో భాగస్వామ్యానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని తెలిపారు. అమెరికా విశ్వవిద్యాలయాలు తెలంగాణ విద్యాసంస్థలతో కలిసి పనిచేసేలా సహకరించాలని కోరారు. విద్యార్థుల మార్పిడి, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తరించాలని సూచించారు. అమెరికాలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న భారతీయ భాషల్లో తెలుగు ఒకటని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. భారతదేశ చరిత్ర, సంస్కృతిపై రాయబారి సెర్జియో గోర్‌కు ఉన్న అవగాహన తనను ఆకట్టుకుందన్నారు. ప్రత్యేకంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, వంటకాలు, రాష్ట్ర బలాలపై రాయబారి చూపిన ఆసక్తిని



ముఖ్యమంత్రి అభినందించారు. తెలంగాణ-- అమెరికా మధ్య వ్యాపారం, పెట్టుబడులు, సాంస్కృతిక మార్పిడి, ప్రజల మధ్య సంబంధాలను మరింత విస్తరించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని రాయబారి సెర్జియో గోర్ హామీ ఇచ్చారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ

విశ్వంభర, నాగోల్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ సూచించారు. సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సైబర్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ వంటి గోప్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ షాపింగ్, పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో, అలాగే డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫోన్ చేయడంతో పాటు ఝఎవతీఝతీఅఎవ.స్ట్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సకాలంలో



ఫిర్యాదు చేస్తే బాధితులకు న్యాయం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి. ఉదయ్ కిరణ్, అధ్యాపకులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాపార, పెట్టుబడి మోసాలపై అవగాహన



విశ్వంభర, చైతన్యపురి : ప్రజలను సైబర్ నేరాల నుండి కాపాడే లక్ష్యంతో సైబర్ జాగరూకత దివస్ లో భాగంగా చైతన్యపురి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వ్యాపార , పెట్టుబడి మోసాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఆన్‌లైన్ లో వచ్చే ఏదైనా పెట్టుబడి ఆఫర్లు, బిజినెస్ పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వస్తే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఇన్స్పెక్టర్ సైదులు తెలిపారు.

## సరూర్నగర్ స్టేడియంలో నేడు సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ

విశ్వంభర, సరూర్ నగర్ : తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో గురువారము 6 వ తేదీన సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ కార్యక్రమము ఉదయం 10 గంటలకు ఉంటుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.



## బోనాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక : అర్వపల్లి రమాకాంత్

విశ్వంభర, సరూర్ నగర్ : బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకా అని ఆర్కె పురం డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు అర్వపల్లి రమాకాంత్ అన్నారు. ఎన్టీఆర్ నగర్ డివిజన్ ఫేస్ -2 లో బోనాల పండుగ తొట్టెల కార్యక్రమానికి హాజరుకావాలని ఓంకార్ యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్ , సాయి, టిల్లు, దినేష్ , సాయి, కృష్ణ, దిలీప్ , వినీత్ లు ఆహ్వానాన్నీ అందజేశారు. ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ జరుపుకోవాలి అని అన్నారు.అమ్మవారి కృప అందరిపై ఉండాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులను పరిశీలించిన ఎంపీడీవో

విశ్వంభర ,వలిగొండ : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జి. జలంధర్ రెడ్డి వలిగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ కిరణ్‌లతో, కలిసి గుడిసెవాసుల ఇళ్లను సందర్శించి వారి నివాస పరిస్థితులు, కుటుంబ వివరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల మేరకు లబ్ధిదారులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణ ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా అర్హత పరిశీలన నిర్వహిస్తున్నట్లు ఎం పీ డీ ఓ. జి. జలంధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు సర్ లో భాగస్వామ్యం కావాలి

విశ్వంభర, గడ్డి అన్నారం : ప్రతి ఓటరు సర్ లో భాగస్వామ్యం కావాలి అని గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సునీల్ బాబు సూచించారు. గడ్డి అన్నారం డివిజన్‌లోని కోదండరాం నగర్ కాలనీ, కట్టకింద ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి ఓటు యొక్క విలువను ప్రజలకు వివరించి, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ శశికల, బద్దుల వేణు గోపాల్ యాదవ్, చందర్ యాదవ్, రవీందర్, పండరినాథ్, తుడిగోవర్ధ, వై వి కృష్ణ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ , శ్రీనివాస్ , మహేష్ , డింపు, శరత్ యాదవ్ , మారి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐటీ శాఖ మంత్రిని కలసిన బొమ్మక్ కళ్యాణ్

విశ్వంభర, బోడుప్పల్: బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పొగుల దిలీప్ రెడ్డి ని బుధవారం తెలంగాణ రాష్ట్ర గౌరవ ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డివిజన్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. పార్టీ బలోపేతం కోసం,ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ జనరల్ సెక్రటరీ కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## అంగన్వాడీ పోస్టుల్లో దివ్యాంగులకు న్యాయం చేయాలి: మంత్రి సీతక్కకు వినతి




విశ్వంభర, హైదరాబాద్ : అంగన్వాడి పోస్టులలో దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరుతూ మహిళ దివ్యాంగుల సాధికారత సంఘం అధ్యక్షురాలు కోలా రాజ్యలక్ష్మి, సెక్రెటరీ స్వప్న, లక్ష్మి గాంధీభవన్ లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దివ్యాంగుల అంగన్వాడీ పోస్టులు 15982 పోస్టుల్లో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ 640 పోస్టులు రావాలి అని ఏజ్ లిమిట్ 35 సంవత్సరాల వరకు నోటిఫికేషన్ లో పెట్టారు. దివ్యాంగులకు ఉన్నది ఏజ్ లిమిట్ 45 సంవత్సరాలు కావున దీనిని దృష్టిలో పెట్టుకొని ఆన్లైన్ లో అప్లికేషన్ పొందే విధంగా నోటిఫికేషన్ వెయ్యాలని కోరామని అన్నారు . పోస్టుల్లో శరీర వికలాంగులకు తీరని అన్యాయము జరుగుతుంది ఈ పోస్ట్ లో ఓహెచ్, హెచ్ హెచ్, విహెచ్ వాళ్లకు జనరల్ గా నోటిఫికేషన్ వేయమని కోరడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లలో కూడా 5 శాతం కేటాయించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి వెంటనే ప్రిన్సిపాల్ సెక్రటరీ శృతిహోజా కి ఫోన్ చేసి వీళ్ళ సమస్యలపై వెంటనే చర్య తీసుకోవాలని ఆదేశించారు.

## డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: అధ్యక్షుడు ముప్పిడి లింగస్వామి గౌడ్


విశ్వంభర, సరూర్ నగర్ : మహేశ్వరం నియోజకవర్గ ఎన్టీఆర్ నగర్ డివిజన్ లోని ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పిడి లింగస్వామి గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి , టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ నగర్ డివిజన్‌లోని ఫేజ్-- 1,2, 3 ప్రాంతాలలో ఏఈ మౌనిక తో సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను పరిశీలించారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల దుస్థితి, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, వీధి దీపాల నిర్వహణ వంటి పలు మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పిడి లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ డివిజన్‌లోని అనేక ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వర్షాకాలంలో గుంతలతో నిండిన రోడ్ల వల్ల ప్రజలు



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక శేఖర్, జ్ఞానేశ్వర్ యాదవ్, రమేష్ గౌడ్, సుదర్శన్, షఫీ పాషా, పటేల్ నబీ, నగేష్, జహంగీర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా -కమిషనర్ కు వినతి పత్రం అందజేత

విశ్వంభర, ఇబ్రహీంపట్నం:- రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మున్సిపల్ 18 వ వార్డు మహిళా కౌన్సిలర్ సిద్ధం భానుప్రియను కించపరిచారు అంటూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించిన అనంతరం ,మున్సిపల్ కమీషనర్ సుదర్శన్ కు వినతి పత్రం అందజేశారు. వార్డు అభివృద్ధి నిధుల విషయంలో 18వ వార్డు కౌన్సిలర్‌ను కించపరిచిన మున్సిపల్ చైర్మన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని బిజెపి రాష్ట్ర నాయకులు నాయిని సత్యనారాయణ డిమాండ్ చేసారు.నాయిని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్లకు సమానంగా అభివృద్ధి నిధులు కేటాయించాల్సిన బాధ్యత మున్సిపల్ పాలకవర్గంపై ఉందన్నారు.




అయితే 18 వార్డుకు సంబంధించిన కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి రూ. 20 లక్షల ప్రతిపాదనను కౌన్సిల్ సమావేశానికి ముందే ఎజెండా నుండి తొలగించి కించపరిచారు. అలాగే మున్సిపల్ సర్వ సభ్య సమావేశ కౌన్సిల్ లో ఆమె నెలపై బైటయించి నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలో చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు,ముఖ్యంగా వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న కుల సంఘం భవనాలు, తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి నిధులు అవసరమని, రాజకీయ కక్షసాధింపుతో వాటిని అడ్డుకోవడం సరైంది కాదన్నారు. అన్ని వార్డులకు సమాన న్యాయం చేయాలని, చైర్మన్ వెంటనే 18వ వార్డు కౌన్సిలర్ సిద్ధం భానుప్రియకు క్షమాపణ చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో, మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రజిత,జిల్లా కౌన్సిల్ మెంబర్ రాఘవేందర్,దాసు, సురేష్, భరత్,మున్సిపల్ యువమోర్చ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు గోపి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి శ్రీను, సిద్ధం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ. 25వేలు విరాళం

విశ్వంభర, ఇబ్రహీంపట్నం:- రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండల పరిధి కొంగరకలాన్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీత్లా భవాని అమ్మవారి దేవాలయ నిర్మాణానికి, విగ్రహ ప్రతిష్ట, కార్యక్రమాలకు టీపీసీసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మాజీ నిరంజన్ రెడ్డి తనవంతు ఆర్థిక సహాయం ప్రకటించారు. బుధవారం ఆలయ కమిటీ సభ్యులను కలిసిన నిరంజన్ రెడ్డి గారు రూ. 25,000/- ఇరవై ఐదు వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా సహకరిస్తానని, భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ "భక్తి భావాన్ని పెంపొందించే దేవాలయాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగేష్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణ, రమేష్, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ నిరంజన్ రెడ్డి సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. బోనాల పండగ,



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు.